RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 87 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 19 గురువారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## రైతు భీమా చెక్కును అందజేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



అక్బర్‌పేట, భూంపల్లి మండలం, జూన్,18,(నగర నిజం) : బేగంపేట గ్రామంలో రైతు పంజాలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుమారుడు పంజా మహేందర్ కి రైతు బీమా చెక్కు ఐదు లక్షల రూపాయలు అందజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, మాజీ ఎంపీటీసీలు అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, మంద చంద్ర సాగర్, పాతూరి శ్రీనివాస్ గౌడ్, మండల నర్సింలు, మాజీ సర్పంచులు గుండా శంకర్, పోతారం అనసూయ ప్రతాప్, పెరిక మధు, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, ఫిషర్మెన్ మండల అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు షేర్ పల్లి స్వామి, ఎర్రోళ్ల స్వప్న బాలరాజు, కూడవెల్లి డైరెక్టర్లు వెలుపుల యాదగిరి ముదిరాజ్, పుదోజి ప్రభాకర్ చారి, కడవెరుగు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్తే వెంకటేశం, ఎల్లన గారు సురేందర్ రెడ్డి, కడవెరుగు రమేష్, కడవెలుగు జగన్, బొమ్మల శ్రీధర్, పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు.. పట్టించుకోని అధికారులు...



హైదరాబాద్ జూన్ 18 (నగరనిజం న్యూస్ ) ఓల్డ్ నల్లకుంట రామాలయం వెనుక స్ట్రీట్ నెంబర్ 14 హౌస్ నెంబర్ 2-1-259120 గజాల ఈ స్థలంలో నాలుగు ఫ్లోర్ పెంట్ హౌస్ చేశాడు కంప్లీట్ ఇచ్చినా గాని టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రాథనా కార్యదర్శి ఏ సుదర్శన్ ఆరోపించారు. అంబర్పేట్ సర్కిల్ 16 లో అవినీతితో రాజమలుతున్నారని, విచ్చలవిడిగా అవినీతికి అక్రమాలకు కల బడుతున్నాదీనిపై దృష్టి పెట్టడం లేదన్నారు.ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటూ అక్రమార్కులతో వసూళ్లకు పాల్పడుతూ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు వెంటనే ఈ బిల్డింగ్ పై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ జిహెచ్ఎంసి మరియు జోనల్ కమిషనర్ డూప్టీ మిషనర్ మారుతీ దివాకర్ పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.

## తెలంగాణలో పేదల కోసం చారిత్రాత్మక నిర్ణయం-సన్న బియ్యం పంపిణీ-

- ఒకేసారి మూడు నెలల ఉచిత సన్న బియ్యం పంపిణీ
- గత బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్



అక్బర్‌పేట,భూంపల్లి మండలం, జూన్,18,(నగర నిజం): దేశం మొత్తంలో పేదలకు సాధారణంగా దొడ్డి బియ్యం పంపిణీ జరుగు తున్నప్పటికీ, తెలంగాణ మాత్రం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రంగా నిలిచిందని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ పేర్కొన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని, ఇది పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను స్పష్టం చేస్తుందని తెలిపారు. ఒకేసారి మూడు నెలల ఉచిత రేషన్ బియ్యాన్ని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయడం సంతోషకరమైన విషయమని తెలియజేశారు. ఇప్పటికి 80శాతం పంపిణీ పూర్తయిందని, మిగతా 20శాతం ప్రజలు బియ్యాన్ని రేషన్ షాప్ ల వద్ద తీసుకోవాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఒక్క కొత్త రేషన్ కార్డునూ జారీ చేయలేదని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ఇప్పటికే మూడు లక్షల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం పేదల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని చూపుతోందన్నారు.అలాగే, వర్షాకాలం పెట్టుబడి సాయంగా రైతులకు 9000 కోట్ల రూపాయల "రైతు భరోసా" నిధులను విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ వర్షాకాల పంటలో రైతులు సన్న వడ్లను పండించాలని కోరారు. సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందని ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ తెలిపారు.

## భూటకపు ఎన్కౌంటర్లతో మోడికి ఘనస్వాగతమా?

- ఈ నెల 21 న విశాఖ లో జరిగే యోగాద్రా కార్యక్రమానికి ప్రదాని నరేంద్రమోదీ విచ్చేస్తున్న క్రమంలో చంద్రబాబు కుట్రలో బాగమే జరిగిన మారేడు మిల్లీ అడవిలో రాజకీయ హత్యలు
- సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్.



హైదరాబాద్ జూన్ 18 (నగరనిజంన్యూస్) మోడీ యోగాంద్రా కార్యక్రమానికి విచ్చేస్తున్న క్రమంలో, ఆయన మెప్పుకోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనీ, అల్లూరి జిల్లా రంపా చోడవరం, మారేడు మిల్లీ, అడవిలో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో బాగమే చంద్రబాబు జరిపిన రాజకీయ హత్యలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ స్పష్టం చేశారు. వీటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బుధవారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో ప్రకటించారు. దీనిపై హైకోర్టు ప్రదాన న్యామూర్తిచే విచారణ జరిపించాలని మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు.గత నెలా ఇదే ప్రాంతంలో ఎన్కౌంటర్ పేరుతో ఇద్దర్ని కాల్చి చంపారని పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు ఏజెంట్, పారిశ్రామిక వేతలకు నమ్మిన ఏజెంట్ మరియు ఆపరేషన్ కాగార్ ను ప్రవేశ పెట్టి వేలాది మందిని బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హతమార్చిన మోడీకి అతి సన్నితుడు ఆయిన చంద్రబాబు ఈనెల 21 న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగేంద్ర కారేక్రమానికి ముఖ్య అతిదిగా వస్తున్న మోడీకి రక్తపు ఏరులతో ఘనస్వాగతం పలికిన చంద్రబాబు ప్రజా అక్షత్రంలో నిలువవలసి ఉంటుందని హెచ్చరించారు.మన్యం అడవులను దోచుకునేందుకు ఈ ఎన్కౌంటర్లు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల మౌలిక సమస్యలను పక్కదారి పట్టించే అసమర్థ ప్రభుత్వల విధానాలను ఎండగట్టారు. పౌర ప్రజాస్వామిక హక్కులలో బాగంగా పేదల పక్షాన పోరాడే సంస్థలను అన్ని రకాల హింసలకు గురిచేస్తూ, బూటకపు ఎన్కౌంటర్ పేర్లతో కాల్చి చంపుతున్నారని మండిపడ్డారు.ఈ దళారి దోపిడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాల ద్వారా కలసి పోరాడాల్సిన అవసరాన్ని నొక్కి వ్యాఖ్యానించారు.

## ఔట్‌డోర్ అడ్వర్టైజింగ్‌పై ప్రభుత్వం సమగ్ర ప్రకటనల విధానం ప్రకటించాలి

- ఔట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ డిమండ్




హైదరాబాద్ జూన్ 18 (నగరనిజం న్యూస్): ప్రస్తుత పరిస్థితుల్లో ఔట్డోర్ అడ్వర్టైజింగ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారించాలని,, తెలంగాణలో సమగ్ర ప్రకటనల విధానం ప్రకటించాలని ఔట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (అడ్వర్టైజింగ్ పరిశ్రమ) తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమండ్ చేసింది. బుదవారం హైదరాబాద్ లో ఏర్పతుచిసిన మీడియా సమావేశం లో అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మాకు సమగ్ర ప్రకటనల విధానం కావాలని, అన్ని రకాల ఏజెన్సీలను సమానంగా పరిగణించేలా పాలసీ ఉండాలని కోరారు. హోర్డింగ్ల పరిమాణం, ఎత్తుపై పరిమితులు.జనాభా వారీగా పన్ను వసూలు.అన్ని టెండర్లు పారదర్శకతతో, బహిర్గతంగా ఉండాలని కోరారు.. 5 సంవత్సరాల కాలానికి అనుమతులు ఇవ్వాలి ఏజెన్సీలకు వ్యాపార రుణాలు అందించాలిని, అన్ని ఏజెన్సీలకు సమాన అవకాశాలను కల్పించాలని విజ్ఞప్తి చేసారు. జీహెచ్ఎంసీ పరిధిలో రికార్డుల ప్రకారం మొత్తం 2,400 హోర్డింగులు ఉన్నాయి. ఈ హోర్డింగ్లపై ప్రకటనల ద్వారా జీహెచ్ఎంసీకి ఏడాదికి రూ.30 కోట్ల ఆదాయం సమకూరేది. ప్రకటనల పన్నులు కాకుండా, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, పోలీస్ డిపార్ట్మెంట్ వంటి ప్రభుత్వ విభాగాలు మా వంటి ప్రకటనల ఏజెన్సీలకు హోర్డింగ్ ఏర్పాటుకు ప్రోపర్టీని లీజుకు ఇవ్వడం ద్వారా జీహెచ్ఎంసీ అదనంగా మరో రూ.10 కోట్ల ఆదాయాన్ని ఆర్జించేది. 2005 తర్వాత జీహెచ్ఎంసీ పరిధులు విస్తరించాయి. కానీ, విస్తరించిన ప్రాంతాలలో కొత్త హోర్డింగ్ల ఏర్పాటుకు అనుమతులు జారీ చేయలేదు. జీహెచ్ఎంసీ (ఓఆర్ఆర్) వరకు విస్తరించిన పరిధుల వరకు అనుమతులు ఇచ్చి ఉంటే ఇప్పటికి ఇంచుమించుగా 10,000 హోర్డింగ్లు అందుబాటులో ఉండాలి. వీటి ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి ప్రకటనల పన్ను ఆదాయం సుమారు రూ.250 కోట్ల నుంచి రూ.300 కోట్ల వరకు రాబడి ఉండేది.జీహెచ్ఎంసీ పరిధిలో 2020కి ముందు రిజిస్టర్ అయిన అడ్వర్టైజింగ్ ఏజన్సీల సంఖ్య 209గా ఉండగా, రిజిస్టర్ కాని ఏజెన్సీలు 200 వరకు ఉన్నాయి. గత ప్రభుత్వం 2020 ఏప్రిల్ 20న జీవో నంబర్ 68 తీసుకురావడంతో జీహెచ్ఎంసీ పరిధుల్లోని అన్ని హోర్డింగ్లను తొలగించారు. ఫలితంగా హోర్డింగ్ ప్రకటన ఆదాయం సున్నాకు పడిపోయింది. పర్యావసానంగా 209 రిజిస్టర్డ్, 200 రిజిస్టర్డ్ కాని ఏజెన్సీలకు ఉపాధి లేకుండాపోయింది.ఏజెన్సీలు దివాలా తీయాల్సి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేసారు.జీవో నంబర్ 68 జారీ చేసిన తర్వాత, హోర్డింగ్స్ మినహా ఇతర మాధ్యమాల ద్వారా జీహెచ్ఎంసీ సుమారుగా రూ.8-10 కోట్ల (బస్ షెల్టర్లు, మెట్రో మీడియా, పాదాచార వంతెనలు (ఫోబ్స్), గొడుగులు) ఆదాయం మాత్రమే పొందింది. అయితే, కొన్ని చట్టపరమైన సమస్యల కారణంగా ఈ రాబడిని కూడా జీహెచ్ఎంసీ ప్రస్తుతం కోల్పోతోందని వారు తెలిపారు.

## 19 న గుట్టలో రాష్ట్ర ప్రధాన దేవాలయాల ఉద్యోగులు సమావేశం



- ఉద్యోగుల కీలక సమస్యలపై చర్చ
- జేపీసీ చైర్మన్ గజవెల్లి రమేష్ బాబు వెల్లడి

యాదగిరిగుట్ట, జూన్ 18, (నగరనిజం న్యూస్ ) : ఈ నెల 19 వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు యాదగిరిగుట్ట లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పాత గోవుశాల లో గల ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన దేవాలయాల ఉద్యోగుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రధాన దేవాలయాల ఉద్యోగుల జేఏసి చైర్మన్ గజవెల్లి రమేష్ బాబు తెలిపారు. బదిలీలు, బదిలీలపై వెళ్లిన వారి సమస్యలు, ఎదురవుతున్న అనారోగ్య సమస్యలు, త్వరలో పదవీ విరమణ చేయనున్న వారి సమస్యల వంటి అంశాలను చర్చించి తీర్మానాలు చేస్తామని రమేష్ బాబు తెలిపారు.యాదగిరిగుట్ట, వేముల వాడ, భద్రాచలం, కొండగట్టు, కొమురవెల్లి, బాసర దేవస్థాన ఉద్యోగుల ( మతపర , మినిస్టీరియల్, నాల్గవ తరగతి సిబ్బంది) జేఏసి సమావేశానికి భారీ సంఖ్యలో ఉద్యోగులు హాజరవుతారని రమేశ్ బాబు తెలిపారు. ఈ సమావేశానికి టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ తో సహా రాష్ట్ర నాయకులు పాల్గొంటారని గజవెల్లి రమేష్ బాబు వివరించారు.



# నీతి వ్యాఖ్యలు వల్లిస్తున్న కేటీఆర్.. తిట్టుకుంటున్న ముసలివాళ్ళు

- ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమ్మార్



హైదరాబాద్ జూన్ 18 (నగరనిజం న్యూస్ ) నీతి వ్యాఖ్యలు వల్లిస్తున్న కేటీఆర్ ను చూసి భార్య భర్తల ఫోన్లు ఎలా వింటాడని కేటీఆర్ ను 65 ఏండ్ల ముసలివాళ్ళు తిడుతున్నారని ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ విమర్శించారు. బుదవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పరువు బజారున పడేసినందుకు కల్వకుంట్ల కుటుంబానికి నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేవ్సారు.కేటీఆర్ నోరు తెరిస్తే అబద్ధమే మాట్లాడుతాడని,బీఆర్ఎస్ పార్టీ అనేది గతంరేవంత్ రెడ్డి అరగంట బీఆర్ఎస్ గురించి ఆలోచిస్తే ఆ పార్టీలో నలుగురు తప్పా ఎవరూ ఉండరన్నారు.కేటీఆర్ కి ఇంగ్లీష్ ఫుల్... సబ్జెక్టు నిల్ కల్వకుంట్ల కుటుంబం రేవంత్ పేరును కోటి సార్లు పలికి ఉంటారు కల్వకుంట్ల కుటుంబం కల్వ కుట్రల కుటుంబం కేటీఆర్ చీప్ గా చిల్లరగా మాట్లాడుతాని ఎద్దేవా చేసారు.

# విద్యను వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్
- ఇబ్రహీంపట్నం ఎంఈఓకు ఎస్ఎఫ్ఐ వినతి



ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) : విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి హీర్యానాయక్ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి తరంగ్, అధ్యక్షులు వంశీలు మాట్లాడుతూ... అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టం 2009 ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. పేద విద్యార్థులకు 20 శాతం ప్రైవేట్ పాఠశాలలలో రాయితీ కల్పించాలన్నారు. కొన్ని విద్యాసంస్థలు విద్యను వ్యాపారం చేసే దాని పవిత్రతను కాలుష్యం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యను లాభసాటిగా మార్చుకొని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని వాపోయారు. ఫీజులతో తల్లిదండ్రులపై భారం మోపుతున్నారని అన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతి లేని పాఠశాలలపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిని దారుణంగా హత్య చేసిన కొడుకు,,?

- బండరాయితో తలపై కొట్టడంతో అక్కడికక్కడే మృతి
- కొడుకే తండ్రిని హత్య చేసినట్లు గ్రామస్తుల ఆరోపణ







మహేశ్వరం జూన్ 18, (నగరనిజం) కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ తండ్రిని తన కొడుకే దారుణంగా హత్య చేసిన సంఘటన కలకలం రేపింది సీఐ సీతారామ్ తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధి పులిమామిడి గ్రామానికి చెందిన పసుపుల చిన్న జంగయ్య వృత్తిరీత్యా గొర్లను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తుండేవారు. మృతుడికి ఒక కొడుకు ముగ్గురు కూతుర్లు మృతుడు ఇల్లు నిర్మిస్తుండడంతో మధ్యలోనే ఆగిపోయింది దీంతో కొడుకు శేఖర్ ఇల్లు పూర్తి కావాలంటే పొలం అమ్మాలని నిర్ణయించుకున్నాడు. మృతుడి కొడుకు నిత్యం తల్లిదండ్రులతో పొలం అమ్మాలంటూ పట్టుబట్టడంతో తల్లిదండ్రులు నిరాకరించారు. ఎప్పటిలాగే మంగళవారం రాత్రి కూడ తల్లిదండ్రుల్ని పొలం అమ్మాలని అడిగాడు తల్లిదండ్రులు మళ్లీ నిరాకరించారు. మంగళవారం రాత్రి మృతుడు జంగయ్య తిని స్లాబ్ వేసి ఉన్న ఇంట్లోనే పడుకోగా మృతుడి భార్య పద్మమ్మ తన రెండవ కూతురు. అదే ఊర్లో నివసిస్తుండడంతో ఆమె దగ్గరికి వెళ్లి పడుకుంది బుధవారం ఉదయం మృతుడి భార్య పద్మమ్మ భర్తను లేపాడానికి రావడంతో రక్తపు మడుగులో మృతి చెంది ఉన్నా భర్తను చూసి బోరున విలిపించింది . మృతుడి కొడుకే బండరాయితో తలపై దారుణంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెంది ఉంటాడని మృతుడి భార్య పద్మమ్మ అనుమానం వ్యక్తం చేయడంతో మృతుడి కొడుకు శేఖర్ ను గ్రామస్తులు ఇంటి పిల్లర్ కు కట్టేసి కాస్త దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న కందుకూరు ఎస్సై సైదులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని నిందితుడిగా అనుమానిస్తున్న మృతుడి కొడుకు శేఖర్ ను అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు.

- **హత్య ప్రాంతాన్ని పరిశీలించిన మహేశ్వరం ఎసిపి జానకి రెడ్డి**

మహేశ్వరం ఎసిపి జానకి రెడ్డి కందుకూరు సిఐ సీతారామ్ హత్య జరిగిన ప్రాంతానికి చేరుకొని. ఫింగర్ ప్రింట్స్ క్లూజ్ టీం ఫోరెన్సిక్ నిపుణులతో హత్యకు సంబంధించిన పూర్తి ఆధారాలు పోలీసులు సేకరించారు. హత్య జరిగిన ప్రాంతాన్ని చుట్టుపక్కల డాగ్ స్క్వాడ్ బృందంతో తిరిగి పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి మృతుడి భార్య పద్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

- **దారుణ హత్యతో ఉలిక్కిపడ్డ పులిమామిడి ప్రజలు**

పులిమామిడి ప్రజలు దారుణ హత్య ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కుటుంబ భూ వ్యవహారంలో తండ్రిని కొడుకే హత్య చేసిన ఘటన స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. సాధారణంగా శాంతియుతంగా ఉండే గ్రామంలో ఇలాంటి హింసాత్మక ఘటన జరగడం పలువురిని షాక్‌కి గురి చేసింది. హత్యకు సంబంధించిన విషయం వివరాలు వెలుగులోకి రాగానే గ్రామమంతా ఒక్కసారిగా అల్లకల్లోలంగా మారింది. మృతుడిని చూసేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇంతటి క్రూరత్వం తమ గ్రామంలో జరగడం దురదృష్టకరం అంటూ పెద్దలు మాజీ ప్రజా ప్రతినిధులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# మా 15 డిమాండ్లు తీర్చండి మహా ప్రభో



- నేడు గుట్టలో రాష్ట్ర ప్రధాన దేవాలయాల ఉద్యోగుల భేటీ
- సమస్యలపై చర్చ తీర్మానాలు: గజవెల్లి రమేష్ బాబు

**యాదగిరిగుట్ట, జూన్ 18:రాష్ట్ర ప్రధాన దేవాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు 15 ఎజెండాలుగా చర్చించి తీర్మానాలు చేయనున్నామని జేఏసీ చైర్మన్ గజవెల్లి రమేష్ బాబు తెలిపారు. నేడు గుట్టలో రాష్ట్ర జేఏసీ సమావేశం జరగనుంది.పోస్టులకు అనుకూలంగా జీవో 888 సవరించాలని, పాచక పోస్ట్ లు మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలని, త్వరలో పదవీ విరమణ చేయనున్న ఉద్యోగుల ను మాతృ సంస్థ కు డిప్యూటేషన్ పై బదిలీ చేయాలని రమేష్ బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి కీలక పదిహేను అంశాలపై చర్చిస్తామన్నారు.అన్ని దేవాలయాలలో కూడా ఒకే విధంగా సర్వీసు రూల్స్ వర్తింప జేయాలన్నారు.**

# సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలి

- ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకొని ఉన్నదని ఆపడం సరైంది కాదు
- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పి.జగన్



ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) : సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.జగన్ డిమాండ్ చేశారు. ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకొని ఉందని రైతు భరోసా ఆపడం సరైంది కాదన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. అందులో భాగంగానే రైతులను అప్పుల ఊబి నుంచి బయటపడేయటం కోసం వ్యవసాయ పెట్టుబడికి సాయం కింద ఎకరాకు రూ.6 వేల రూపాయిలు చొప్పున రైతులకు అందిస్తామని చెప్పిందన్నారు. గత రబీ సీజన్లో మండలంలోని కప్పాడు గ్రామంలో మాత్రమే రైతులకు పెట్టుబడి సాయం అందించిందని గుర్తు చేశారు. మిగతా గ్రామల రైతులకు అందించలేదన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో కూడా ఇబ్రహీంపట్నం మండలంలోని ఏ ఒక్క రైతుకు కూడా పెట్టుబడి సాయం అందించటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డుకు అనుకుని ఉన్నందున ఈ మండలంలోని రైతులకు మొండిచెయ్యి చూపడం బాధాకరమన్నారు. మరీ ఈ మండలంలో పంటలు పండించే వాళ్ళు రైతులు కాదా అని ప్రశ్నించారు. ఈ మండలం నుంచి హైదరాబాద్ కు కూరగాయలు, పండ్లు, పాలు వంటివి నిత్యం వెళుతున్నాయన్నారు. పెట్టుబడి సాయం కోసం రైతులు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎలాంటి వ్యత్యాసాలు చూడకుండా తక్షణమే అర్హులైన ప్రతి రైతుకు పెట్టుబడి సాయం నిధులు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు.

# త్వరలో గుట్ట దేవస్థానం గోవుశాలకు మహర్దశ

- ఆశలు రేకెత్తిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంలి
- కొండపైన గోవులు, గోపూజా కేంద్రం ఏర్పాటు తప్పనిసరిలి
- కోడెమొక్కు భక్తులకు ఊరట



యాదగిరిగుట్ట, జూన్ 18 : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి గోవుశాల ఆధునీకరణకు, విస్తరణకు, నిర్వహణకు మరిన్ని మంచి రోజులు రాబోతున్నాయి. వేములవాడ యాదగిరిగుట్ట, హైదరాబాద్ తో సహా పశు సంవర్ధక శాఖ స్థలంలో రాష్ట్రంలో నాలుగు చోట్ల అత్యాధునిక గోవు శాల నిర్వహణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం తో భారీ ఎత్తున నిధులు, సిబ్బంది సమకూరన్నాయి.ఇతర రాష్ట్రాలలో గోవుశాలల నిర్వహణ ఎలా ఉంది, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకున్నాయి తదితర విషయాలపై సమగ్ర అధ్యయనానికి ముగ్గురు సభ్యులతో కూడిన ఉన్నతాధికారుల కమిటీని ప్రభుత్వం ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ బుధవారం దేవస్థానం గోవుషాలను సందర్శించి వివరాలు సేకరించారు.

- **మల్లాపురం రోడ్డులో దేవస్థానం గోవుశాల...**

ప్రస్తుతం యాదగిరిగుట్ట దేవస్థానానికి మల్లాపురం రోడ్డులో దాదాపు పదమూడు ఎకరాల స్థలంలో గోవుశాల ఉంది. 206 గోవులు ఉండగా ప్రతినిత్యం 60 లీటర్ల పాలు ఇస్తున్నాయి. వీటిలో కొన్ని పాలను పెరుగుగా చేసి శ్రీ స్వామి వారి దద్ద్యోజనానికి వినియోగిస్తున్నారు. తెల్లవారు జామున స్వామి వారి అభిషేకానికి, భక్తుల అన్నప్రసాదానికి, వేదపాఠశాల విద్యార్థులకు, అదేవిధంగా అనుబంధ శ్రీ పాత లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి ఉపయోగిస్తున్నారు. అతిముఖ్యమైన ఈ గోవుశాలకు కనీసం బోర్డు గానీ, ప్రధాన రోడ్డు నుంచి సీసీ రోడ్డు గానీ కనిపించలేదు.

- **మరిన్ని ఎకరాలు కావాలి...**

గోవుశాల విస్తరణకు , అత్యాధునిక వసతుల కల్పనకు, గోవుల ఆరోగ్య పరిరక్షణ కు కనీసం మరో యాభై ఎకరాల స్థలం సమకూర్చాల్సి ఉంది. ప్రస్తుత పదహారు మంది సిబ్బంది సంఖ్యను కూడా గణనీయంగా పెంచాల్సి ఉంది .
గోపూజా స్థలం ఎక్కడ?..కొండపైన శ్రీ స్వామి వారి సన్నిధిలో గోపూజా కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంది. తద్వారా గోవులకు మేత వేసి గోపూజ చేసుకునే వెసలుబాటు కలుగుతుంది.

# స్థానికుల చేతులతో ఆధారాల సేకరణపై గ్రామస్తులు అసహనం





మహేశ్వరం జూన్ 18 (నగరనిజం) :కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిమామిడి గ్రామంలో బుధవారం చోటుచేసుకున్న దారుణ హత్య కేసులో గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భూమి విషయంలో తండ్రిని కొడుకే హత్య చేశాడన్న ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతున్న తరుణంలో, హత్య జరిగిన ప్రాంతంలో పోలీసులు స్థానికుల సహాయంతో ఆధారాలు సేకరించడం పట్ల గ్రామస్తుల్లో అసంతృప్తి నెలకొంది. ఫోరెన్సిక్ బృందం ఓ పక్క దర్యాప్తు చేస్తున్న తరుణంలో, గ్లౌజ్ వేసుకొని బండరాయిని బయటికి తీయాల్సిన తరుణంలో ప్రత్యక్షంగా ఓ స్థానికుడి చేతులతో హత్యకు ఉపయోగించిన బండరాయిని సంచిలో వేయడంపై పలువురు గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల చేతులతో ఆధారాలు సేకరించడం వల్ల కేసు ప్రభావితం కావచ్చు అంటూ కొందరు వాఖ్యానించారు.ఇలాంటి చర్యల వల్ల న్యాయపరంగా కేసులో లోపాలు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హత్య కేసు చాలా సున్నితమైనదైనందున దర్యాప్తు ప్రామాణికంగా జరగాలని గ్రామస్తులు పోలీసులను కోరుతున్నారు.

# ఏ.ఎస్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన కార్పొరేటర్ కమర్తపు మురళి





**ఖమ్మం: జూన్ 18, ( నగర నిజం బ్యూరో ):కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళీ అన్నారు . బుధవారం ఖమ్మం ముస్తఫా నగర్ లోని ప్రభుత్వ ఏ ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు . అధ్యాపకులు చెప్పిన విషయాలను అనుసరించి , సమయాన్ని వృథా చేయకుండా చదివితే విజేతలుగా నిలుస్తారని తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోవిందా రావు , కల్లురు ప్రభుత్వ కలశాల శ్రీనివాస్ , ఉన్నత పాఠశాల ప్రధాన హెచ్ఎం క్రిష్ణ కుమారి , డాన్ బాస్కొ , కళాశాల స్టాఫ్ , 24వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గంగీశెట్టి శ్రీనివాస్ , షేక్ గౌస్ , పాలురి నాగార్జున తదితరులు పాల్గొన్నారు .**

# నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించాలి

- రైతుల పేర్లను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలి
- ఫోర్త్ సిటీ పేరుతో బలవంతపు భూ సేకరణ ఆపాలి
- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య
- యాచారం తహాశీల్దార్ అయ్యప్పకు సీపీఐ(ఎం) నేతల వినతి
- కురుమిద్ద, ధర్మన్నగూడ గ్రామాల్లో భూ రెవెన్యూ సదస్సులు



ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) : నిషేధిత జాబితా నుండి భూములను తొలగించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య డిమాండ్ చేశారు. నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించి రైతుల పేర్లను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని కురుమిద్ద, ధర్మన్నగూడ గ్రామాల్లో నిర్వహించిన భూ రెవెన్యూ సదస్సులో తహాశీల్దార్ అయ్యప్పకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2500 ఎకరాల భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల నుంచి బలవంతంగా ఫార్మాకు భూములు సేకరించిధని అన్నారు. 800 మంది పట్టా రైతులు ఫార్మాకు భూములు ఇవ్వకుంటే, రైతుల అంగీకారం లేకుండా ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. భూములు ఇవ్వమని నిరాకడించడంతో నిషేధిత జాబితాలో పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఎన్నికల్లో ఫార్మాను రద్దుచేసి, భూములు తిరిగిస్థామని చెప్పి నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట మార్చిందని ఆరోపించారు. నేడు మళ్ళీ ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ పేరుతో బలవంతపు భూ సేకరణ చేస్తున్నారని ధ్వజమెత్తారు. వెంటనే బలవంతపు భూ సేకరణ ఆపాలన్నారు. ధర్మన్నగూడలో నెలకొన్న భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. బాండెడ్ లేబర్ కింద పట్టాలు ఇచ్చిన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాదా బైనామాలో పట్టాలు చేసి పేద రైతులను న్యాయం చేయాలని కోరారు. రైతులు పెట్టుకున్న దరఖాస్తులకు వెంటనే పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బాలరాజ్, నాయకులు పి.రమేష్, శ్రీమన్నారాయణ, భాషయ్య, మద్ది సురేష్, మల్లేశ్, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల ఊబి నుండి సర్పంచులను బయటపడేయండి- పెద్దతూప్ర మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య

- సర్పంచుల పెండింగ్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వెంకటయ్య వినతి
- పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే సర్పంచులకు ఆత్మహత్యలే శరణ్యమంటున్న చిటికెల వెంకటయ్య



రాజేంద్రనగర్, జూన్ 19(నగరనిజం ప్రతినిధి):ప్రభుత్వం నుండి రావాల్సిన సర్పంచుల బిల్డింగ్ బకాయిలను తక్షణమే మంజూరు చేయాలని శంషాబాద్ మండల్ భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు, పెద్దతూప్ర మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బకాయిలు చేతికి అందకఅప్పుల ఊబిలో చిక్కుకున్న సర్పంచులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రక్షించాలని చిటికెల వెంకటయ్య విజ్ఞప్తి చేశారు.బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర లో మీడియాతో మాట్లాడిన స్థానిక మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య.... రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులంతా తాహతుకు మించి అప్పులు గ్రామాలను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం సకాలంలో నిధులు మంజూరు చేస్తుందని ఆశపడి సర్పంచులు వడ్డీకి అప్పులు తెచ్చి గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టారని చిటికెల వెంకటయ్య వెల్లడించారు. అయితే గత కేసీఆర్ ప్రభుత్వ హయాం నుండి నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరకు సర్పంచుల పెండింగ్ బకాయిలు మంజూరు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచులు కనీసం 10 లక్షల నుండి మొదలుకొని 70, 80 లక్షల వరకు అప్పులు చేసి పోటాపోటీగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గడిచిన 5, 6 ఏళ్లుగా ప్రభుత్వం సర్పంచులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు మంజూరు చేయకపోవడంతో సర్పంచులు తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఆర్థిక భారంతో సతమతమవుతున్నారని చిటికెల వెంకటయ్య వాపోయారు. చేసిన అప్పులు తీర్చలేక పలువురు సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలు లేకపోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సర్పంచుల సంక్షేమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా సరే తక్షణమే సర్పంచుల పెండింగ్ బకాయిలను మంజూరు చేసే ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేకపోతే సర్పంచులకు ఆత్మహత్యలే శరణ్యమని చిటికెల వెంకటయ్య వాపోయారు.

# -విద్యుత్ అంబులెన్స్‌లు ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రవాణా శాఖ మంత్రి వర్యులు పోన్నం ప్రభాకర్ గౌడ్

- పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.





ఖమ్మం: జూన్ 18, ( నగర నిజం బ్యూరో )ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ కాలేజీ గ్రౌండ్ లో టీజీఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ అంబులెన్స్‌లు ప్రారంభంమరియు విద్యుత్ ఉద్యోగుల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు రవాణా శాఖ మంత్రి వర్యులు పోన్నం ప్రభాకర్ గౌడ్ కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు..

# మావోయిస్టులను కాల్చిచంపే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలి

- శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ కంగారును నిలిపివేయండి



ఖమ్మం: జూన్ 18, ( నగర నిజం ప్రతినిధి): నేలకొండపల్లి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్ మావోయిస్టులను కాల్చి చంపే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ఆపరేషన్ కగార్ పేరుతో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలు మావోయిస్టులను ఎన్కౌంటర్ల పేరుతో చంపేస్తున్నారని ఆరోపించారు. మావోయిస్టును అంతం చేయడం కాదు, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులు కేంద్రంతో చర్చలు జరుపుతాం, శాంతియుతంగా సమస్యను పరిష్కరిద్దాం, ఆయుధాల విషయాన్నీ కూడా చర్చిద్దాం అంటూ కేంద్రా ప్రభుత్వానికి లేఖలు రాశారని గుర్తు చేశారు. ఒకవైపు విప్లవ పార్టీ చర్చలకు సిద్ధమని కాల్పుల విరమణ పాటిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మాత్రం తుపాకితోనే పరిష్కరిస్తామనడం హేయమైన చర్య అని అన్నారు. ఇది మావోయిస్టుల సమస్య కాదని ఆదివాసులందరిది అని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం ఆదివాసులకు అండగా నిలబడుతున్న మావోయిస్టులను నిర్మూలించడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. అడవుల్లోని ఖనిజ సంపదను వనరులను కార్పొరేట్లకు దోచి పెట్టే ఆపరేషన్ కగారును ఆపాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ మండల కౌన్సిల్ సభ్యులు పాలపాటి అశోక్, కాశ బోయిన అయోధ్య, చిర్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి జ్ఞాపకార్థం కౌకుంట్లలో నూతన బస్టాండ్ ప్రారంభోత్సవం

- వంశీకృష్ణ చిత్రపటానికి నివాళులు అర్పించిన మండల ప్రజలు
- బస్టాండు ఏర్పాటు చేసిన స్నేహగణేష్ మిత్ర బృందంను అభినందించిన ప్రజలు





జూన్ 18 (నగరనిజం ప్రతినిధి):మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ పక్కన కీబీ శేబీ వంశీకృష్ణ జ్ఞాపకార్థంగా నూతన బస్టాండ్ ను ప్రారంభించిన స్నేహ గణేష్ మిత్రబృందం మరియు గ్రామ పెద్దలు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇది ఆయన జ్ఞాపకానికి నిజమైన నివాళి మాత్రమే కాకుండా గ్రామ ప్రజలకు ఉపయోగపడే మహత్తర సేవా కూడా,ఈ స్ఫూర్తితో మరెన్నో మంచి పనులు జరగాలని ఆశిస్తున్నాం.వంశీ స్మృతి ఇలా నలుగురి సేవగా నిలవాలన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన స్నేహ గణేష్ మిత్ర బృందానికి పలువురు అభినందించారు.అదేవిధంగా స్నేహ గణేష్ మిత్ర బృందం మాట్లాడుతూ నవ్వుతూ బతకాలిరా తమ్ముడు అంటూ ఎల్లప్పుడూ నవ్వుతూ అందరినీ నవ్విస్తూ,జోకులు వేసే,వంశీకృష్ణ జ్ఞాపకాలు ఇప్పటికీ మర్చిపోలేక పోతున్నామన్నారు.అనంతరం వంశీకృష్ణ చిత్రపటానికి నివాళులు అర్పించి,రెండు నిమిషాలు మౌనం పాటించిన గ్రామ పెద్దలు,స్నేహగణేష్ మిత్రబృందం.తదనంతరం వంశీకృష్ణ జ్ఞాపకార్థం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బస్టాండ్ ను వారి కుటుంబ సభ్యులతో ప్రారంభించి,కౌకుంట్ల ప్రజానీకానికి అంకితం చేశారు.ఈ కార్యక్రమంలో వై.కిషన్ రావు,గాండ్ల శ్రీకాంత్,తుమ్మల కిరణ్ కుమార్ రెడ్డి,కేబీఆర్ గౌడ్,జాంగిర్,కావలి శేఖర్,నీలి శ్రీనివాసులు,నీలి నర్సింలు,ఉల్లి నరేష్, రవీందర్ రెడ్డి,కురువ బాలు, శ్రీనివాస్ రెడ్డి, శంకరయ్య,గుముడాల రవి, కృపాదానం,ప్రభు,చంద్రారెడ్డి,బడుగుల రాజు,మరియు స్నేహ గణేష్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహం పంపిణీ

- 354 వ రోజుకు చేరుకున్న ఉచిత అల్పాహార పంపిణీ
- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్ సీ రాజమౌళి జన్మదిన వేడుకలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్ ,18,(నగర నిజం): గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ బుదవారం నాల్గవ సంవత్సరం 354 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా లయన్ గోలి సంతోష్,లయన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని, లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతి రోజు ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని, అందులో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి జన్మదిన సందర్భంగా అల్పాహారంతో పాటు బ్రెడ్ అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగిందని, మున్సిపల్ చైర్మన్ పదవికి వన్నె తెచ్చిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు, ద్వారకా వెంచర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుక్స్,పెన్నులు పంపిణీ



గజ్వేల్ మండలం, జూన్, 18,(నగర నిజం): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి పుట్టినరోజు సందర్భంగా బుదవారం అహ్మదిపూర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు, బుక్స్, పెన్సిల్స్, పెన్స్, వాటర్ బాటిల్స్, డ్రాయింగ్ మెటీరియల్స్ మరియు ఎగ్జామ్ పాడ్స్ పాఠశాల అధ్యాపకుడు బ్రహ్మాండ్లపల్లి బిక్షపతి, పాఠశాల హెడ్మాస్టర్ సుధాకర్ అధ్యక్షతన, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, అరీఫ్ , సభ్యుల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం, జోన్ చైర్మన్ నేతి శ్రీనివాస్, ఐ వి ఎఫ్ రాష్ట్ర బాధ్యులు తోట బిక్షపతి అహ్మదిపూర్ యువ నాయకులు రమేష్, ప్రభాకర్, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్, ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్, మనం ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు ఉత్తునూరి సంపత్, ఐ వి ఎఫ్ జిల్లా అడ్వైసర్ దోమకొండ సతీష్, బి ఆర్ ఎస్ పట్టణ కోశాధికారి కొమురవెల్లి ప్రవీణ్, జిల్లా బాధ్యులు అత్తెల్లి వెంకటేష్, అత్తెల్లి బాలేష్, రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్ మండల యువకులకు పెద్దలకు పోలీస్ స్టేషన్ ఫంక్షన్ నిర్వహించిన కార్యక్రమం

- గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా ఆధ్వర్యంలో





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్,18,(నగర నిజం): గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గజ్వేల్ మండల గ్రామాల యువకులకు పెద్దలకు పోలీస్ స్టేషన్ విధుల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ సీఐ సైదా.ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ ఫిర్యాది ఎలా స్వీకరిస్తారు,కేసు నమోదు ఎఫ్ఐఆర్, ఒక వ్యక్తి పై కేసు నమోదు అయితే ఎన్ని రికార్డులలో అతని పేరు ఉంటుంది, పోలీస్ స్టేషన్ చుట్టూ ఆవరణ పరిసర ప్రాంతాలు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ ఫంక్షన్ ఎలా జరుగుతుంది పోలీసులు నిర్వహించే విధులు పెట్రోల్ కార్, బ్లూ కోల్ట్స్, రైటర్, సెక్షన్ ఇన్చార్జి విధులు, డయల్ 100 కాల్ వస్తే పోలీసులు ఏ విధంగా సంఘటన స్థలానికి చేరుకుంటారు, ప్రజల రక్షణ గురించి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.విద్యార్థి దశలో ఏదైనా కేసు నమోదు అయితే ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం ఉండదు అని మరియు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు.ఎవరైనా సెల్ఫోన్ పోగొట్టుకుంటే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలోఎస్ఐ మల్లారెడ్డి, ఏఎస్ఐ పండరి, హెడ్ కానిస్టేబుల్ జగన్మోహన్ రెడ్డి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ ఈటలతో పరిచయం చేసుకున్న మేడ్చల్ బిజెపి నూతన కమిటీ



మేడ్చల్ జూన్ 18 (నగరం నిజం)మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ సమక్షంలో కలిసి ఎంపీతో పరిచయాలు చేసుకున్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి

- జూన్ 25 లోపు పెండింగ్ లేకుండా ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలి
- బేస్మెంట్ లెవల్ పూర్తయిన వాటికి వెంటనే బిల్లులు చెల్లించాలి
- 20 నుండి 28 వరకు పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి
- సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు
- కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం




ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) : జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను వేగంగా గ్రౌండింగ్, బేస్మెంట్ లెవెల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వాటికి బిల్లులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్లు గ్రామ, మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం పై, వనమహోత్సవం కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటివరకు 56.33 శాతం ఇండ్ల గ్రౌండింగ్ అయ్యాయని, 43 శాతం ఇంకా కావలసి ఉందని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. జూన్ 25 వరకు ఎలాంటి ఇండ్లు పెండింగ్ లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అతి బీద కుటుంబం మహిళకు బ్యాంక్ లింక్ రుణాలు మంజూరు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి అయిన 15 రోజులలో రెంటల్ లెవెల్ కు వెళ్లే విధంగా పనిచేయాలని తెలిపారు. ఈనెల 25 లోపు ఇంకా ప్రారంభించని ఇండ్ల జాబితాను రద్దుచేసి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇప్పటి వరకు తక్కువ గ్రౌండ్ చూపించిన మొయినాబాద్, నార్సింగ్ ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల మున్సిపాలిటీల అధికారులను వెంటనే చేయించాలని లేనియెడల తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇండ్ల నిర్మాణంలో ఇసుకకు సంబంధించి అందుబాటులో ఉన్న ఇసుకను ఎక్కడి నుంచైనా తీసుకోవచ్చు అని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామ మున్సిపల్ పరిధిలో ఈనెల 20 నుండి 28 వరకు పారిశుద్ధం పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైన్లు క్లీన్ చేయించి రోడ్లకు ఇరువైపుల పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని తాగునీరు కలుషితం కాకుండా లీకేజీ లేకుండా చూడాలని గ్రామపంచాయతీ మున్సిపల్ లలో అన్ని గుంతలు కల్వర్టులు పూడ్చాలని గ్రామాలలో వీధి దీపాలు లేని ప్రాంతాల్లో కొత్తవి ఏర్పాటు చేయాలని ఈ విషయంపై పెద్ద ఎత్తున స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీన్ని పరిశీలించుటకు జులై 1 2 3 తేదీల్లో గ్రామాలకు మున్సిపాలిటీలకు ఆడిట్ టీమ్లు సందర్శించి పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ డ్రైవ్ లో సరిగా పని చేయని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. వన మహోత్సవంపై కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు పని చేయాలని సూచించారు. మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని, గుంతలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మొక్కలు నర్సీలలో అందుబాటులో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సంగీత, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి రామారావు, డిపిఓ సురేష్ మోహన్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి కేషురామ్, పిడి హౌసింగ్ హనుమంతు నాయక్, గ్రామీణ అభివృద్ధి శాఖ పిడి శ్రీలత మెప్మా పిడి మల్లీశ్వరి, డిఈఓ సుశీందర్రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు నిజమైన నిరుపేదలకు కేటాయించాలి

- గజ్వేల్ బిజెపి మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్ ,18,(నగర నిజం): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు ఇలాంటి పక్షపాతం లేకుండా నిజమైన నిరుపేదలకు కేటాయించాలని గజ్వేల్ బిజెపి మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం ఇందిరమ్మ ఇళ్లు నిజమైన నిరుపేదలకు కేటాయించాలి అని గజ్వేల్ ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ అనితకి వినతి పత్రం అందజెయడం జరిగింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవాస్ యోజన క్రింద నిరుపేదలకు ఇళ్లు నిర్మించాలి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కు 32,426 వేల కోట్ల రూపాయలు చెల్లిస్తే ఇక్కడ మాత్రం నిరుపేదలకు కెటయించకుండా కేవలం అధికార పార్టీ కార్యకర్తలకు ఇవ్వడం కాంగ్రెస్ నాయకులు చెప్పిన పేర్లు మాత్రం మే లీస్ట్ అవుట్ చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నమని నిజమైన నిరుపేదలను గుర్తించి వారికి మాత్రమే కెటయించాలని లేని భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు మణే శేఖర్,మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు,మండల ప్రధానకార్యదర్శి లు ఇప్ప స్వామి,బారు అరవింద్,మండల ఉపాధ్యక్షులు భీనమైన ప్రభాకర్,శివమల్లు శ్రీకాంత్ గౌడ్,శాతం స్వామి, కార్యదర్శి కూర స్వామి,మండల లీగల్ సెల్ కన్వీనర్ కర్నాల శ్రీనివాస్,యువ నాయకులు అనిల్, మండల నాయకులు గణేష్, నర్సింలు, మదుసుధన్ తదితరులు పాల్గొన్నారు

## పులిమామిడిలో దారుణం...

- కన్న కొడుకే చంపాడని తల్లి అనుమానం
- పోలీసులకి పిర్యాదు చేసినా మృతుని భార్య
- కేసు నమోదు చేసుకున్న కందుకూరు పోలీసులు





కందుకూరు,జూన్ 18 : రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో ఒక వ్యక్తిని దారుణ హత్య చేసిన ఘటన చోటు చేసుకుంది.విషయం తెలుసుకున్న కందుకూరు పోలీసులు ఘటన స్థలికి చేరుకుని సిఐ సీతారాం పర్యవేక్షణలో వివరాలు సేకరించారు.సిఐ తెలపిన వివరాల ప్రకారం కందుకూరు మండలం పులిమామిడి గ్రామానికి చెందిన పసుపుల చిన్న జంగయ్య(65 ) గొర్రెల కాపరిగా చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.మృతుడికి ముగ్గురు కూతుర్లు,ఒక కొడుకు ఉన్నారు.జంగయ్య పేరుమీద అదే గ్రామంలో 20 గుంటల భూమి కలదని,అయితే అట్టి భూమిని అమ్ముదామని గత కొంత కాలముగా తన కొడుకు అయిన పసుపుల శేఖర్(34) సెంట్రిగ్ పని చేస్తు ఉన్నారని అతడు జంగయ్యను,వాళ్ళ అమ్మ పద్మను తరచూ వేదిస్తూ వారితో గొడవ పడుతున్నాడని సిఐ తెలిపారు.ఈ మద్య వారు కొత్త ఇల్లు నిర్మాణం చేస్తుండగా,మరలా శేఖర్ తన తండ్రిని భూమి అమ్మి ఇల్లు కడుదామని తనతో గొడవ పడుతుండేవారని,ఇట్టి విషయములో పెద్ద మనుషుల సమక్షములో పంచాయతీ పెట్టించడం జరిగిందని తెలిపారు.అయినా కూడా శేఖర్ యొక్క ప్రవర్తనలో మార్పు రాలేదని,ప్రస్తుతం శేఖర్ తన భార్య పిల్లలతో కలిసి వేరే ఇంటిలో అద్దెకు ఉంటున్నాడని తెలియజేశారు. జంగయ్య తన భార్య కలిసి నిర్మాణములో ఉన్న ఇంటి స్లాబ్ క్రింద నివాసం ఉంటున్నారని పోలీసులు తెలిపారు.రోజు మాదిరిగానే 17(మంగళవారం) రాత్రి జంగయ్య,తన భార్య పద్మమ్మ తన కొడుకు శేఖర్ ముగ్గురు కలిసి భోజనం చేసిన తర్వాత పద్మమ్మ అదే ఊరిలో ఉండే తన రెండవ కూతురు ఇంటికి వెళ్ళి పడుకుందని, జంగయ్య ఇంటి స్లాబ్ క్రింద పడుకున్నాడని సిఐ తెలిపారు.బుధవారం ఉదయం 5:45 గంటలకు పద్మమ్మ వాళ్ళ కొత్త ఇంటికి వచ్చి జంగయ్యను నిద్ర లేపడానికి దుప్పటి తీసి చూడగా జంగయ్య తలకు తీవ్ర రక్తపు గాయమై రక్తపు మడుగులో చనిపోయి కనిపించాడని తెలిపారు.జంగయ్య తన పేరు మీద ఉన్న భూమిని అమ్మనివ్వడం లేదని మనసులో పెట్టుకుని తన కొడుకు శేఖర్ జంగయ్యను చంపవచ్చని మృతుని భార్య అనుమానం వ్యక్తం చేస్తూ కందుకూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సీతారాం తెలియజేశారు./ సమాజంలో రాను రాను మానవ విలువలు దిగజారిపోతున్నాయి.కనిపించిన తల్లిదండ్రులని కర్కశంగా కన్నబిడ్డలు పొట్టన పెట్టుకుంటున్నారు.ఆత్మీయ బంధాలకు బీటలు వారుతున్నాయి.ఉదాహరణకు రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పులిమామిడిలో మంగళవారం రాత్రి జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనం.కన్న బిడ్డపై తన భర్తను చంపాడని పోలీసులకి ఇచ్చిన పిర్యాదు ద్వారా ఇట్టే తెలిసి పోతుంది.కేవలం ఆర ఎకరం పొలంను విక్రయించెందుకు పొలాన్ని తండ్రి ఇవ్వకపోవడమేనా మృతుడు చేసుకున్న దురదృష్టం అని గ్రామస్థులు,మృతుని భార్య రోదిస్తూ తెలపడం విశేషం.

## ఉత్తమ డాక్టర్ అవార్డు గ్రహీత వెంకట్ రమణను సన్మానించిన ఎమ్మెల్సి నవీన్ కుమార్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి జూన్ 18 నగర నిజం ఉత్తమ వైద్యసేవలకు గాను అత్యున్నతమైన ఉత్తమ డాక్టర్ అవార్డు మిరియాల వెంకట రమణ కి రావడం సంతోషించదగిన విషయమని సమాజంలోని అన్ని రంగాలలో పొందే అవార్డల యొక్క ప్రాముఖ్యతను వెలకట్టలేమని చేసిన సేవలకు గుర్తింపుగా దక్కే అరుదైన గౌరవమే అవార్డు అని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. ఇటీవలే సుమన్ టివి నిర్వహించిన డాక్టర్ అవార్డ్స్ లో షాద్ నగర్ పట్టణానికి చెందిన మిరియాల వెంకట రమణకు ఉత్తమ డాక్టర్ అవార్డు వచ్చిన సందర్భంగా వారి యొక్క హాస్పిటల్ కి వెళ్లి వారిని శాలువాతో సత్కరించి సన్మానించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.రానున్న రోజుల్లో షాద్ నగర్ పట్టణ ప్రజలకు మంచి వైద్య సేవలు అందించి వైద్య రంగంలో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ బీఎస్ సుధీర్,మరియు పలబట్ల శివకుమార్,పలబట్ల బాల్ రాజ్,డాక్టర్ తులసి, అన్వారీ రాజు,కాటా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు పర్చాలి

- వీరమళ్ళ కార్తీక్ గౌడ్



చౌటుప్పల్ జూన్ 18 (నగర నిజం) : ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలుపరుస్తూ, విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం పేద విద్యార్థులకు విద్యనందించాలి అని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు చౌటుప్పల్ లో ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా యూనిఫాం,పాఠ్యపుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలను తీసుకుంటున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు.విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద,మధ్య తరగతి విద్యార్థులకు సీట్లు కేటాయించాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఎక్కడా అమలుపర్చడం లేదు.అమలుపర్చని పాఠశాలలపై చర్యలు తీసుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎం.ఈ.వో పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.అదేవిధంగా ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేయాలని అన్నారు.అదేవిధంగా జర్నలిస్టుల యొక్క పిల్లలకి పూర్తి రాయితీతో కూడిన విద్యను అందించాలని అన్నారు.

## కొండపాక మార్కెట్ కమిటీ కార్యాలయంలో మొట్ట మొదటి సమావేశం



కొండపాక మండలం, జూన్,18,(నగర నిజం): కొండపాక మండల మార్కెట్ కమిటీ కార్యాలయంలో మొట్టమొదటి సమావేశం మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం ఉద్దేశం ఏమనగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావుకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెప్పటినటువంటి వ్యవసాయానికి సంబంధించిన ఏ కార్యక్రమం అయినా అభివృద్ధి అయినా రైతుల పక్షాన ముందు ఉండి రైతులకు న్యాయం చేస్తాము అని, చేయాలి అని వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్ల తో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బట్ట పర్శరాములు, డి. ఏం, నాగరాజు, డైరెక్టర్లు పాల్గొనడం జరిగింది.

## నరేంద్ర మోడీ నాయకత్వంలో పని చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాము

- బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన




చౌటుప్పల్ జూన్ 18 (నగర నిజం) : భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ ఆధ్వర్యంలో అమృత కాలం వికసిత భారత్ సంకల్ప సభ చౌటుప్పల్ లో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడవ సారి ప్రధానమంత్రి అయిన సందర్భంగా 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంకల్ప సభ నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రి ఎన్నో సంస్కరణలను ఎన్నో పథకాలను దేశ ప్రజలకు అందిస్తూ వాటిలో ముఖ్యంగా నారీ శక్తికి కొత్త ఉత్తేజం అనే పథకం ద్వారా నారీ శక్తి వందన్ ద్వారా చట్ట సభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. మొదటిసారిగా జాతీయ రక్షణ అకాడమీలో మహిళల చేరిక, ప్రధానమంత్రి మాతృ వందన యోజన ద్వారా 3.9 కోట్లకు పైగా గర్భిణీలకు 18,593 కోట్ల ఆర్థిక సాయం, ముస్లిం మహిళలకు న్యాయం దక్కిన త్రిపుల్ తలాక్ రద్దు, అందరికీ అందుబాటులో ఆరోగ్యం ఉండాలని ఆకాంక్షతో ఆయుష్మాన్ భారత్ ద్వారా 70 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లతో సహా 55 కోట్లకు పైగా ప్రజలకు వార్షికంగా ఐదు లక్షల ఉచిత వైద్యం, జాతీయ విద్యా విధానం 2020 తో ప్రపంచ స్థాయికి చేరిన భారత విద్యా వ్యవస్థ, ప్రధానమంత్రి యోజన ద్వారా 14,500 పాఠశాలల ఆధునీకరణ, ఇన్ని పథకాలు ప్రవేశపెట్టిన నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుకుంటూ నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేయడం మన అదృష్టం అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్ మాట్లాడుతూ పేదలకు సేవ అణగారిన వర్గాలకు గౌరవం దక్కేల ఎన్నో ప్రయోజనాలు తీసుకొచ్చారని కొనియాడారు. అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గొని శంకరయ్య, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,చినుకుని మల్లేశం, ఆలె చిరంజీవి, ముత్యాల భూపాల్ రెడ్డి, రెక్కల సుధాకర్ రెడ్డి, బాత రాజు సత్యం, పోలోజు శ్రీధర్ బాబు, రమణ గోని దీపిక , ఈడుదల ఐలయ్య కాయితి రమేష్, మునగాల తిరుపతిరెడ్డి, తడక సురేఖ గోశిక నీరజ శాగ చంద్రశేఖర్ రెడ్డి వనం ధనంజయ, కడవేరు పాండు గోషిక పురుషోత్తం, కడారి ఐలయ్య,ఉడుగు విజయలక్ష్మి యాస అమరేందర్ రెడ్డి ,పబ్బతి శేఖర్, తోకల సాయి,పాలెం అశోక్,నల్ల శివప్రసాద్, గుండెబోయిన వేణు, వంగాల రాము, నాటి మల్లేశం గౌడ్,ఊదరి దివ్య, బర్మ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ మర్కంటి కనకయ్య ముదిరాజ్ జన్మదిన వేడుకలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్,18,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ మర్కంటి కనకయ్య ముదిరాజ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నె వెంకటేష్,3వ వార్డు అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేష్ , బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు మెతుకు సాయిబాబా, గుండ్ర రామచంద్రం, 3వ వార్డు యూత్ అధ్యక్షులు కాటు కళ్యాణ్ ,సాజిద్, రాజు, తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి



కందుకూరు,జూన్ 18 (నగరనిజం) :రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని.ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో ఈజాబితాను రూపొందించడంలో ఆంతర్యం ఏమిటని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సెక్రెటరీ సామ మహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సామ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇల్లు లేనివారికి, కిరాయి గృహాల్లో ఉన్నవారికి కాకుండా కమిటీల పేరుతో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు అనుకూలంగా ఉన్నవారికి ఇల్లు మంజూరు చేస్తున్నారని, అర్హులైన లబ్ధిదారులను పక్కన పెడుతున్నారని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకి మండలంలో కాంగ్రెస్ నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.సోషల్ మీడియా గ్రూపులలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే పోస్టులు పెడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువవికాస్ మంజూరు చేయాలని ఎంపికలో అధికారులను బలిపశువు చేయకుండా పూర్తి పారదర్శకతను పాటించాలని డిమాండ్ చేశారు.మహేశ్వరం నియోజకవర్గంలో పలు గ్రామపంచాయతీలు ముగ్గు పోసిన ఇంటికి రాకుండా అడ్డుకుంటున్నారు అని,400 చదరపు అడుగుల నుండి 600 చదరపు అడుగుల వరకు ఉండాలని తొలగించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.నిజమైన ఆరోలకు ఇల్లు మంజూరు చేయకపోతే ఎంపీడీవో కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించండి.

## ఇబ్రహీంపట్నం ప్రాజెక్టు సీడీపీఓ వినితా దేవి



ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) : ఐదేళ్ల లోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఇబ్రహీంపట్నం ప్రాజెక్టు సీడీపీఓ వినితా దేవి సూచించారు. అమ్మమాట - అంగన్వాడి బాటలో భాగంగా బుధవారం మంచాల మండల పరిధిలోని ఖాగజ్ ఘాట్ గ్రామంలో సీడీపీఓ వినితా దేవి ఆధ్వర్యంలో అమ్మమాట.. అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించాలన్నారు. చిన్నపిల్లలకు ఆటా,పాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు చక్కటి క్రమశిక్షణ అలవడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు ఎంతో ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. పిల్లలకు ఎగ్ బిర్యానితో పాటు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఆట వస్తువులతో కూడిన బోధన ఉంటుందన్నారు. ఆంగన్వాడి సేవలను తల్లులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 5 సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రైమరీ స్కూల్ లో చేర్పించాలని కోరారు. అనంతరం పోషన్ వాటికలో భాగంగా చెట్లను నాటి, విత్తనాలు చల్లారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే పౌష్టికాహారం, ఆటపాటలతో విద్య, గర్భిణులకు అందించే సేవలపై ఐసీడీఎస్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కల్పన, విజయ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బిల్కిస్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే పేదరికం నిర్మూలన నవపేట్ రవీందర్ గౌడ్

- సొంత ఖర్చులతో విద్యార్థినీ, విద్యార్థులకు. నోట్ బుక్, పంపిణీ చేసిన రంగాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి జూన్ 18 నగర నిజం నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుశీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్ బుధవారం నాడు విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్సిళ్లు, పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ చదువుకునే పిల్లలు మంచిగా స్కూల్ కి వచ్చి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు నేర్చుకొని మంచి మార్గం లో నడవాలని,అబద్దాలు అడకూడదు అని,ఉన్నత స్థాయికి వెళ్లాలని,అన్ని దానాల్లో కన్నా విద్యా దానం గొప్పదని,మంచిగా చదువుకొని మనల్ని కన్న తల్లిదండ్రులకు,దేశానికి మంచి పేరు తీసుకొని రావలని,నేటి బలలే రేపటి పౌరులని అది నిజం చేయాలని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నవపేట్ శేఖర్ గౌడ్, జింకల జంగయ్య, గ్రామపంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, టీ మై పాల్, టీ కేశవులు, టి అవినాష్, ఉపాధ్యాయులు సుశీల, విద్యార్థులు విద్యార్థినిలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి : జయమ్మ



ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ సూచించారు. బుధవారం మంచాల మండల పరిధిలోని ఎల్లమ్మతండా ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. ఆహారాన్ని అందించడంలో నాణ్యత పాటించాలన్నారు. మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. చక్కటి క్రమశిక్షణతో కూడిన విద్యను ఉపాధ్యాయులు అందించాలన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు. తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆమె భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, ఉపాధ్యాయులు లలిత, అంగన్వాడి టీచర్లు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

- రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి
- భూ భారతి చట్టంలోని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు



ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం జిల్లాలో సమర్థవంతంగా అమలయ్యేలా, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే సంబంధిత వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత ఆర్డీవోలు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలిస్తూ, నిర్ణీత గడువు లోపు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. భూభారతి చట్టంపై పూర్తి అవగాహన ఏర్పర్చుకుంటే దరఖాస్తులను సకాలంలో, సులభంగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా, భూభారతి చట్టంలోని నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న మండలాల్లో వెంటనే పరిశీలించి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని, లేనియెడల తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డుల వివరాలతో సరిపోల్చుకుని, క్షేత్రస్థాయి విచారణను పకడ్బందీగా జరపాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీవోలు, తహసిల్దార్లు, సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రధాని మోదీ లక్ష్యం

- కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- భువనగిరి మాజీ ఎంపీ భూర నర్సయ్య గౌడ్



కొహెడ గ్రామంలో బీజేపీ 11 ఏళ్ల సంకల్ప సభఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పనిచేస్తున్నారని భువనగిరి మాజీ ఎంపీ, బీజేపీ నాయకులు భూర నర్సయ్య గౌడ్ అన్నారు. మంగళవారం సాయంత్రం తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని కోహెడ గ్రామంలో బీజేపీ 11 ఏళ్ల వికసిత్ సంకల్పసభ బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పేద కుటుంబంలో పుట్టిన మోది ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేస్తున్నారని తెలిపారు. కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. గత కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో చేయలేని అభివృద్ధి కేవలం 11 ఏళ్లలో ప్రధానమంత్రి నరేంద్రమోది చేశాడని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ప్రజా సంక్షేమం, రైతుల అభివృద్ధి, మౌలిక వసతులు, మహిళా సాధికారత, ఐటీ రంగంలో డిఫెన్స్, తదితర సెక్టార్లో ఈ దేశంలో జరిగిన పురోగతిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజు భూపాల్ గౌడ్, బీజేపీ నాయకులు బోసుపల్లి ప్రతాప్, నోముల దయానంద్, పోరెడ్డి నరసింహ రెడ్డి, అర్జున్ రెడ్డి, కొత్త రాంరెడ్డి, రమేష్, కొండ్రు పురుషోత్తం రెడ్డి, కందాల బల్దేవ్ రెడ్డి, తూళ్ళ నరసింహ గౌడ్, కరాడి అనిల్, సామల యూసుఫ్ రెడ్డి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం చేపడుతూన్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ అఖిలేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ పోచమ్మ బస్తీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందన్నారు. కాబట్టి పాత బస్ స్టాండ్, పోచమ్మ బస్తీ, ప్రభుత్వ ఆస్పత్రి, తహశీల్దార్ కార్యాలయం, నగర పంచాయతీ కార్యాలయం వంటి ప్రదేశాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. కావున కమర్షియల్, గృహ వినియోగదారులు గమనించి విద్యుత్ వినియోగదారులకు సహకరించాలని కోరారు. కాబట్టి వినియోగదారులు గమనించాలని కోరారు.

# కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయండి



ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కేవీపీ రాంచందర్ రావు అన్నారు. ఈ మేరకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పేరూరి ప్రసన్న కుమార్ బుధవారం మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ రామచందర్ రావును తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాల్లాని అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన ప్రసన్న కుమార్ ను ప్రత్యేకంగా అభినందించి మాట్లాడారు... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నడుంబిగించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా అయ్యేంతవరకు పట్టుదలతో పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. ఆయనే వెంట కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

# జాతీయ రహదారి బ్రిడ్జి కింద భారీ గుంతలు. ధ్వంసం కావడంత వాహనాలు యాక్సిడెంట్లు.

- గుంతలు ఏర్పడ్డ పట్టించుకోని అధికారులపై యాక్సిడెంట్ బాధితులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం: యాక్సిడెంట్ బాధితులు.



మెదక్ బ్యూరో /నగర నిజం: మనోహరాబాద్: మండల పరిధిలోని జాతీయ రహదారి రామాయపల్లి ఆర్ఓబి బ్రిడ్జి పనులు నతనడకన సాగడంతో బుధవారం జాతీయ రహదారి అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద భారీ గుంతలు ఏర్పడడంతో ఎర్టిగా కారు డ్యామేజ్ అయి చిత్రం చూస్తే తెలుస్తుంది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇలాంటి ఘటనలు చాలా ఉన్నాయి అని భారీ వాహనాలు సైతం గుంతలో పడి వాహనాల చక్రాలు ఊడిపోయిన పరిస్థితులు కూడా ఉన్నాయని, యాక్సిడెంట్లు జరిగి మరణాలు ప్రమాదాలు గురైన ఘటనలు చాలా ఉన్నాయని రామయ్య పల్లి గ్రామస్తులు వాహనదారులు మీడియాతో వాపోయారు. జాతీయ రహదారి అధికారుల నిర్లక్ష్యంతో కొన్ని సంవత్సరాలుగా నతనక నడవడంతో జాతీయ రహదారి అధికారులపై తొమ్మిది పోస్తున్న వాహనదారులు గ్రామస్తులు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకుంటే కేంద్రమంత్రి రాష్ట్ర మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్తామని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు శివా గౌడ్, రామయపల్లి గ్రామస్తులు, వాహనదారులు మీడియాతో తెలిపారు.

# ఆపదలో ఉన్నవారికి చికిత్సకోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలి

- మహేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ సభవత్ కృష్ణానాయక్



కందుకూరు,జూన్ 18 ( నగర నిజం) : ఆపదలో ఉన్నవారికి చికిత్సకోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ సభవత్ కృష్ణానాయక్ అన్నారు.బుధవారం మండల పరిధిలోనినేదునూరు గ్రామానికి చెందిన బుడ్డీరపు శ్రీనివాస్ 45 వేలు,ఎల్మటి నిర్మలకు 60 వేల రూపాయలు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్సకోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారుసీఎం సహాయనిది పథకం పేదలకు వరం లాంటిదని ఆయన అన్నారు.ఇందుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి,మండల కో-ఆర్డినేటర్ యండి.అఫ్జల్ బేగ్,ఏఎంసి డైరెక్టర్ శివగల యాదయ్య,యుగంధర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి,కందుకూరు మండల యూత్ అధ్యక్షులు సౌడుపు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పాండు నాయక్,మాజీ వార్డు సభ్యులు ఎగిరిశెట్టి నరసింహ, మన్నెగూడ యూత్ అధ్యక్షులు శివశంకర్, ఉపాధ్యక్షులు శివకృష్ణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి,ఢిల్లీ శ్రీధర్,వరికుప్పల బాబు,ఇంద్రకంటి రాకేష్ గౌడ్,అంకగల్ల దర్శన్,సురేందర్,శేఖర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్‌కి శుభాకాంక్షలు

**• మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య,కార్యవర్గ సభ్యులు**

**• అనంతరం కూకట్పల్లి ప్రెస్ క్లబ్ స్థలము,భవన నిర్మాణం కొరకు వినతి పత్రం అందజేత.**





కూకట్పల్లి ,జూన్ 18,(నగర నిజం ప్రతినిధి) :టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కూకట్పల్లి ప్రెస్ క్లబ్ స్థలము భవన నిర్మాణం కొరకు కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య,కార్యవర్గం కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ, కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలము, భవనం లేక ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు ప్రెస్ మీట్లు,యూనియన్ మీటింగులు,సమస్యల గురించి చర్చించుకుందామంటే సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.ఇక్కడ విలేకరుల ఐక్యతా లోపమో మరి ఇంకేదైన కారణమో ఇప్పటి వరకు ఏ విలేకరి ప్రెస్ క్లబ్ కొరకు ఆలోచన చేయలేదు.అలాగే విలేకరులను సంఘటితం చేయలేక పోయారని ఆయన వివరించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ ను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుకుని,జర్నలిస్టులకు అందుబాటులోకి వెంటనే తీసుకువస్తానని,అలాగే జర్నలిస్టులందరికీ సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా చర్యలూ తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు (జివిఆర్), ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, పిడికిడి గోపాల చౌదరి,కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, సుజాత, సభ్యులు శైలజ, అనిల్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు యూనివర్సిటీ ఉపాధ్యక్షులు వెల్దండ నిత్యానంద రావు కలిసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ..



**కూకట్పల్లి జూన్ 18,(నగర నిజం ప్రతినిధి) :కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి గ్రామంలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఉపాధ్యక్షులు వెల్లండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు కలిసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర యాకన్న తోపాటు పలువురు పాల్గొన్నారు.**

# మహిళలకు స్వయం ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తుంది



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 18::::వికారాబాద్ జిల్లా తాండూరు ఎంపీడీవో కార్యాలయంలో యాలాల్, పెద్దేముల్, తాండూరు మండలాలకు చెందిన లబ్ధిదారులకు, తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో తాండూరు పట్టణ లబ్ధిదారులకు అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ ఇందిరమ్మ అల్పసంఖ్యాక మహిళ శక్తి – రేవంత్ అన్నాకా భరోసా పథకం ద్వారా 150 మంది ముస్లిం మహిళలకు కుట్టుమిషన్ లను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని అన్నారు.ఇంట్లోనే ఉంటూ కుట్టు మిషన్ ద్వారా మహిళలు ఆదాయం ఆర్జించే విధంగా పని చేయాలి.దీంతో ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంది.ఫ్రీ బస్సు , సిలిండల్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్ళు, వడ్డీ లేని రుణాలిచ్చిన మహిళలకే ప్రాధాన్యతను ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం. 150 మంది మహిళలు ఆర్థికంగా ఎదగాలి. తాండూరు లో నిరుపేదలు ఎక్కువగా ఉన్నారు. 150 కుట్టు మిషన్ లతో పాటు, ఇంకా 200 కుట్టు మిషన్లు మంజూరు చేయాలని అడిగిన వెంబడే మంజూరు చేసిన జిల్లా పీడీ రాజేశ్వరికి, తాండూరు మహిళ సోదరీమణుల తరుపున ప్రత్యేక్య ధన్యవాదాలు.రోజురోజుకి డిజైన్ లు మారుతున్నాయి.కొత్వాల్ గారికి కోరేదేమంటే నైపుణ్యం కోసం మహిళలకు ట్రైనింగ్ ఇవ్వాలి.తాండూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ , ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్, జిల్లా మైనారిటీ కార్పొరేషన్ పీడీ రాజేశ్వరి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు



**• 11 ఎళ్లు పూర్తి ..వికసిత్ భారత్ 2047 ప్రతిజ్ఞ**

**• బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి**

వికసిత్ భారత్ లక్ష్య సాధనపై తమ నిబద్ధతను ప్రకటించారు. వికారాబాద్ జిల్లా తాండూరుబిజెపి నాయకులు. బుధవారం పట్టణంలోని మంతటి పాండయ్య ఫంక్షన్ హాల్లో భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ సంకల్ప సభ 11 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా..కార్యక్రమం నిర్వహించారు. వికసిత్ భారత్ 2047 తీర్మానాన్ని నెరవేర్చేందుకు ప్రతిజ్ఞ చేశారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మోదీ నాయకత్వంలో దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందని కొనియాడారు.పార్టీ ఐక్యత, దేశాభివృద్ధి పట్ల తమ సంకల్పాన్ని మరోసారి చాటుకున్నారు. అదేవిదంగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేషం, మాజీ కౌన్సిలర్లు సాహు శ్రీలత, అంతారం లలిత, బీజేపీ నాయకులు బంటారం భద్రేశ్వర్,కృష్ణ , బొప్పి సురేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ం

# దండుపల్లి భూభారతి సదస్సులో పాల్గొన్న మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ మంచు నగేష్.



మెదక్ బ్యూరో /నగర నిజం: మనోహరాబాద్: భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి గ్రామంలో సదస్సులో పాల్గొని రైతులకు భూభారతి సదస్సులో భూమికి సంబంధించిన పిఓటి కేసులు తదితర అంశాలపై రైతులతో చర్చిస్తున్న మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్, వారితోపాటు మనోహరాబాద్ మండల తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వివేక్ వెంకటస్వామి రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలి



**• రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉనుకొండ శ్రీధర్ పటేల్**

కూకట్ పల్లి, జూన్18,(నగర నిజం ప్రతినిధి) : డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, కూకట్ పల్లి డివిజన్ ఏరియా కమిటీ మెంబర్ శ్రీధర్ పటేల్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర మైన్స్, కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామి కి ఆయన కార్యాలయంలో ఉనుకొండ శ్రీధర్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ పటేల్ మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు తీసుకున్న వెంకటస్వామి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ నా దృష్టికి వచ్చిన కార్మికుల సమస్యల పట్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, మంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి యొక్క సమస్యలను పరిష్కరించే బాధ్యతను తీసుకుంటానని అన్నారు.

# ఎల్ఎన్ఆర్ సహకారంతో పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

**• ఉచిత కంటి వైద్య శిబిరం**





నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 18::::వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు (ఎల్ఎన్ఆర్) సహకారంతో పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్నఉచిత కంటి వైద్య శిబిరంలో ప్రజలు భారీగా తరలివచ్చారు.ఈ వైద్య శిబిరంలో వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. యాలాల మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు అధికంగా తరలివచ్చారు. ఈ వైద్య శిబిరాన్ని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సందర్శించారు. కంటి సమస్యలు ఉన్నవారుశిబిరానికి వచ్చి చికిత్స చేయించుకోవాలని అన్నారు.కంటి ఆపరేషన్ కోసం హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేస్తారని తెలిపారు. కంటి సమస్యలు ఉన్నవారు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనుభవజ్ఞులైన డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, తాండూరు నియోజకవర్గం వ్యాప్తంగా ఈ వైద్య శిబిరాలు నిర్వహించనునట్లు వివరించారు. మరోవైపు పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కంటి వైద్య శిబిరాలు తాండూర్ నియోజవర్గంలో విస్తృతంగా నిర్వహించనునట్లు ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు తెలిపారు.

# గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ భూములు గ్రామానికి చెందాలి: గ్రామ ప్రజలు.

**• సాయి సూర్య వెంచర్ లో గ్రామ పంచాయతీ 10 శాతం భూమి మాయం పై కమిటీ విచారణ.**



మెదక్ బ్యూరో/ నగర నిజం: మనోరాబాద్ 18 సాయి సూర్య వెంచర్ లో గ్రామ పంచాయతీకి కేటాయించిన 10% స్థలం కబ్జాకు గురైయిన సంఘటన మెదక్ జిల్లా మేజర్ గ్రామపంచాయతీ కాళ్ళకల్ లో చోటుచేసుకుంది. ఇందుకుగాను గ్రామంలోని పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ మండల సంబంధిత డీఎల్పిఓ ఎమ్మార్వో లకు పూర్తి వివరాలను సేకరించాలని ఆదేశాలను జారీ చేశారు, ఇందులో భాగంగా కాళ్ళకాల్ గ్రామ పంచాయతీలో బుధవారం డి ఎల్ పి ఓ, ఎమ్మార్వో సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని అధికారులపై అసంతృప్తిని వ్యక్తం చేశారు, పూర్తి వివరాలను ప్రజల సమక్షంలో బహిర్గతంగా చర్చించుకొని ఎక్కడ లోపాలు ఏర్పడ్డాయో తక్షణమే వాటిని సరిచేసి కోల్పోయిన ఆ 10 శాతం భూమిని తిరిగి స్వాధీన పరచుకోవాలని గ్రామ సెక్రటరీకి ఆదేశించారు, జరిగిన లోపాలను తక్షణమే సరి చేయాలని లేని పక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సెక్రటరీకి సూచించారు. పలువురు గ్రామస్తులు సెక్రెటరీని సస్పెండ్ చేయాలని డిఎల్పిఓ స్పెషల్ ఆఫీసర్లు ముందే అనడం గ్రామస్తులు చర్చించుకున్నారు. గ్రామస్తులు ముకుమ్మడిగా గ్రామానికి సంబంధించిన దేవాలయ, ప్రభుత్వ భూములు గ్రామానికి చెందేటట్టు చేయాలని, ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉంటుందని గ్రామస్తులు విచారణ కమిటీఅధికారులకు తెలిపారు. కాలాకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అందరూ అడిగిన సమాధానాలకు తెలపకుంట ఆత్మహత్య చేసుకుంటా అని విచారణ కమిటీ , సభలో భయపెట్టియడమేంటని , మీకు ఇబ్బంది ఉంటే రిజైన్ చేయాలని చేస్తే బాగుంటుందని గ్రామస్తులు మీడియాతో తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చగోని ప్రభాకర్, మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్, వెంకటేశం, మాజీ వార్డు సభ్యులు, పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బీవీజీ ఫాండేషన్ ఆధ్వర్యంలో.. విద్యార్థులకు షూస్- సాక్స్ పంపిణి



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 18::::బీవీజీ ఫాండేషన్ తరపున డాక్టర్ సునీతా సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దేముల్ మండలం బ్యాక్వర్డ్ తండాలు సుమారు 8 తండాలలో ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న 350 విద్యార్థి విద్యార్థులకు షూస్– సాక్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. గత 30 సంవత్సరాల నుంచి ఏ వరూ కూడా ఆలోచన చేసిన పాపాన పోలేదని.. బీవీజీ ఫౌండేషన్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు స్కూలుకు వెళ్లడానికి కావాల్సిన సదుపాయాలు కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగాగిరిజన విద్యార్థుల ముఖాల్లో ఆనందం వర్ణనాతీతం. ఇక ముందు కూడా తెలంగాణ రాష్ట్ర కర్ణాటక బార్డర్ లో గల తండా వాసులకు ఏలాంటి అవసరం ఉన్న బీవీజీ ఫౌండేషన్ని సంప్రదిస్తే ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందించడానికి తాము ఎల్లపుడు సిద్ధంగా ఉంటామని బీవీజీ ఫౌండేషన్ చైర్పర్సన్ సునీత సంపత్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, లాల సెట్, గాయాజ్, రాంశెట్టి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ మాత హుండీ లెక్కింపు

**• దేవాలయానికి వచ్చిన ఆదాయం 4,47,053 రూపాయలు**

**• దేవాలయ చైర్మన్ నవీన్ చందర్ రెడ్డి, ఈవో శేఖర్ గౌడ్**



నగరనిజం తాండూర్ ప్రతినిధి జూన్ 18 ::::వికారాబాద్ జిల్లా తాండూర్ మండలంకొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం జాతర బ్రహ్మోత్సవాలు నెల రోజల పాటు వైభవంగా నిర్వహించారు. బుధవారం శ్రీ రేణుక ఎల్లమ్మ మాత హుండీని దేవాలయ ఈవో శేఖర్ గౌడ్ , చైర్మన్ నవీన్ చందర్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో లెక్కించగా.. హుండీ ఆదాయం రూ.4,47,053లు సమకూరిందని తెలిపారు.

ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ నవీన్ చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు, దేవస్థానం సిబ్బంది దోమ రవి కుమార్, దేవాలయ పూజారి కొత్లాపూర్ గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మర్యాదపూర్వకంగా మంత్రి దామోదర్ రాజనర్సింహని కలిసిన నూతన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

- అభివృద్ధి సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా కృషి చేయాలి .
- మంత్రి దామోదర్ రాజనర్సింహ .



మెదక్ బ్యూరో/నగర నిజం బుధవారం, సంగారెడ్డి.రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్ గారిని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి. ప్రావీణ్య, మర్యాదపూర్వకంగా మంత్రి ని బుధవారం సంగారెడ్డి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సంగారెడ్డి జిల్లాలో ముందుకు తీసుకెళ్లాలా ప్రణాళికలను రూపొందించాలని మంత్రి, జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రైతు నేస్తం, భూభారతి చట్టం అమలు, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారత, సూచించారు.సామాన్యులకు ప్రభుత్వ పథకాలు చేరువ అయ్యేలా శిశు సంక్షేమ పథకాల అమలు కు కృషి చేయాలని మంత్రి, కలెక్టర్ కు కృషి చేయాలని మంత్రి సూచించారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.



మెదక్ బ్యూరో/ నగర నిజం: తేదీ: 18-05-2025సంగారెడ్డి జిల్లాసంగారెడ్డి జిల్లాలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. సంగారెడ్డి న్యాయస్థాన సముదాయ భవనంలోని జిల్లా జడ్జి ఛాంబర్లో ప్రధాన న్యాయమూర్తి కి పూల మొక్కను అందించారు.ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అమలు చేసే న్యాయ సహాయ కార్యక్రమాలపై ఇరువురు కొద్ది సేపు చర్చించారు.

# ప్రధాని మోదీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి బీజేపీ మండల అధ్యక్షులు - బక్క వెంకటేష్ గౌడ్



మెదక్ బ్యూరో/ నగర నిజం: మనహోరాబాద్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మరియు జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ఆదేశానుసారం నేడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 11సంవత్సరాల పాలన లోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని మనోహరాబాద్ మండల బిజెపి అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ అన్నారు ఈరోజు మండలం లోని వెంకటాపూర్ అగ్రహారం గ్రామం లో మండల ఉపాధ్యక్షులు చెర్లపల్లి రాజేష్ గౌడ్, ఆంజనేయులు ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో మోదీ 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన రచ్చ బండ కార్యక్రమం లో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నిధుల తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, సి. సి. రోడ్ల తో పాటు ప్రకృతి వనాలు, స్మశాన వాటికల నిర్మాణం, ఉపాధి హామీ రోడ్ల పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. రేషన్ బియ్యం ఒక్%ా

# భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.



మెదక్ బ్యూరో/నగర నిజం:సిద్దిపేట 18 జూన్ 2025బుధవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని తడకపల్లి గ్రామపంచాయతీలో నూతన అర్ ఓ అర్ చట్టం - భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. రెవెన్యూ గ్రామంలో రైతులు, వ్యవసాయ భూమి, ప్రభుత్వ భూమి తదితర భూమి పూర్తి వివరాలతో విలేజ్ ప్రొఫైల్ తయారు చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికిరణ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రభుత్వం లో పంటలు వేసే కంటే ముందే పంట పెట్టుబడి సహాయం 9 వేల కోట్లు విడదల : మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ



9 రోజుల్లో 70 లక్షల 11 వేల మంది రైతులకు కోటి 49 లక్షల ఎకరాలకు దాదాపు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా విడదల అవుతున్నాయి.. రోజువారీగా 9 రోజుల్లో రైతు భరోసా నిధులు విడుదల పూర్తవుతుంది..రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతు భరోసా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మృగశిర కార్తె రాగానే ఏరువాక ప్రారంభం కావడంతోనే పంటలు వేసే సమయానికి పంట పెట్టుబడి సహాయం రైతు భరోసా ను అందిస్తుందిఅర ఎకరా నుండి మొదలు వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు ప్రతి రైతుకు రైతు భరోసా నిధులు పడుతున్నాయిమొన్న రాజేంద్ర నగర్ వ్యవసాయ యూనివర్సిటీ నుండి కేబినెట్ సాక్షిగా గౌరవ ముఖ్యమంత్రి గారు 2349 కోట్లు విడుదల చేశారునిన్న మూడు ఎకరాల లోపు ఉన్న ప్రతి రైతు అకౌంట్ లో మొత్తం 1551.89 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు జమ అయ్యాయి..9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతుల అకౌంట్ లో రైతు భరోసా నిధులు జమ కానున్నాయి..70,11,481 మంది రైతులకు 1,49,00637 ఎకరాలకు దాదాపు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల అవుతున్నాయిఒక గుంట కూడా బీడు లేకుండా రైతులు వ్యవసాయం చేయాలి.రైతులకు ప్రజా పాలన ప్రభుత్వం తరుపున శు భాకాంక్షలు.. గతంలో ఆర్థిక ఇబ్బందుల వల్ల రైతు భరోసా ఆలస్యం జరిగింది. పంట వేసే సరైన సమయానికి ప్రభుత్వం రైతు భరోసా వేస్తుంది.రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతూ వడ్డీలు తెచ్చే పరిస్థితి రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది పంటలు వేసే సరైన సమయానికి పంట పెట్టుబడి సహాయం అందించాం రైతులు వ్యవసాయం పై మంచి మెళుకువలు మార్చుకుని ఆర్థికంగా మంచి ఆదాయం వచ్చే వాణిజ్య పంటలు వేయాలి.గౌరవ ముఖ్యమంత్రి గారు రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతు వేదికల్లో రైతులనుద్దేశ్యంచి ప్రసంగించారు..హుస్నాబాద్ రైతులు వ్యవసాయం లో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలని కోరుకుంటున్నమన ప్రాంతంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు కొనసాగుతున్నాయిదేవుడి ఆశీర్వాదంతో ఈసారి మంచి వర్షాలు పడి పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలివ్యవసాయ పనుల్లో రైతులు చురుగ్గా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్న..

# ప్రభుత్వ ఆదేశాలకు లోబడి ప్రైవేటు పాఠశాలలు పనిచేయాలి.

- మండల విద్యాధికారీ పర్వతి సత్యనారాయణ.



తూప్రాన్ మండల పరిధిలోగల ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ ఆదేశాలకు లోబడి పని చేయాలని, అందుకు వ్యతిరేకంగా వ్యవహరించిన పాఠశాలల పట్ల చర్యలు తీసుకొనుటకు ఉన్నతాధికారులకు సమాచారం అందించడం జరుగుతుందని తూప్రాన్ మండల విద్యాధికారి శ్రీ పర్వతి సత్యనారాయణ తెలిపారు. బుధవారం రోజున తూప్రాన్ మండల వనరుల కేంద్రంలో మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు తమ ఇష్టానుసారంగా వ్యవహరించకూడదని విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలు ప్రభుత్వం సూచించిన సమయ సారిణి పాటించాలని, ప్రైవేట్ పాఠశాలలు తరగతుల వారిగా విద్యార్థుల నుండి తీసుకుంటున్న ఫీజు వివరాలను కార్యాలయంలో సమర్పించాల్సిందిగా కోరారు. విద్యార్థులకు డబుల్ ప్రమోషన్స్ ఇవ్వడం సరైనది కాదని ఆ విధంగా ఎవరైనా చేసిన సరిదిద్దుకోవాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందని, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను విక్రయించడం చట్టరీత్యా నేరమని ఈ విషయంలో ప్రిన్సిపల్స్ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు శుద్ధి చేసిన త్రాగునీరు అందేలాగా చర్యలు తీసుకోవాలని, బాల బాలికలకు ప్రత్యేకమైన బాత్రూం సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. విద్యార్థులు డ్రాప్ బాక్స్ లో ఎవరు ఉండకుండా వారి పట్ల శ్రద్ధ తీసుకొని ప్రతి ఒక్కరూ పాఠశాలలో చదువుకునే విధంగా యాజమాన్యం, ప్రిన్సిపాల్ శ్రద్ధ వహించాలని కోరారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని మానసిక, శారీరక వికాసం సమపాళ్లలో ఉన్నప్పుడే విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తారని క్రీడల పట్ల ప్రైవేట్ పాఠశాలలు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం సూచించిన విధంగా క్రీడా పీరియడ్స్ విద్యార్థులకు అందించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు ముందుగా వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాలని సూచించారు. వాహనాలలో విద్యార్థులను గ్రామాల నుండి తీసుకొచ్చే సమయంలో వాహనాల యొక్క భద్రత,డ్రైవర్ల అనుభవం పరిగణలోనికి తీసుకొని, ప్రత్యేక రక్షణ చర్యలు విద్యార్థులకు కల్పించాలని మండల విద్యాధికారి శ్రీ పర్వతి సత్యనారాయణ సూచించారు. సమావేశంలో మండల పరిధిలో గల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్, మండల వనరుల కేంద్రం సిబ్బంది, సి.ఆర్.పి. లు పాల్గొన్నారు

# గడ్డమల్లయ్యగూడలో ఐఈఎస్ అధికారుల పర్యటన




ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) : ఐఈఎస్ (ఇండియన్ ఎకనామికల్ సర్వీస్) అధికారుల బృందం బుధవారం యాచారం మండలం గడ్డమల్లయ్యగూడలో పర్యటించింది. ఈజీఎస్ నిధులతో గ్రామంలో చేపట్టిన డంపింగ్ యార్డ్, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, పంచాయతీ భవనాలను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, గ్రామ పాలనపై అధ్యయనం చేశారు. గ్రామ అభివృద్ధి పనులపై, సమస్యలపై ఆరా తీశారు. పెండింగ్ పనులను సైతం వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మాధవరావు, ఎంపీడీఓ బాలశంకర్, ఎంపీఓ శ్రీలత, ఈజీఎస్ ఏపీఓ లింగయ్య, ఈసీ శివశంకర్రెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వప్న, టెక్నికల్ అసిస్టెంట్ మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

